# ముందుమాట

శ్రీమాన్ వాడపల్లి కృష్ణమాచార్యులవారిచే పూర్వోత్తరభాగములుగ రచింపబడిన **"శ్రీవైఖానసోపాఖ్యానము"** అను ఈ గ్రంథమునందు విఖనసుని ఆవిర్భావము, మహర్షుల చరిత్ర, మంగలాద్రిక్షేత్రమాహాత్మ్యం, వైఖానస ఆచార్యులజననం, వారి జీవితవిశేషాలు చక్కగా వివరించబడ్డాయి.

వైఖానసనామరత్నావళి వేంకటాచలమాహాత్మ్యం అనునవి ఈ గ్రంథమునందలి విశిష్ట అంశములు, అద్వితీయములు. ఆయా పురాణాల నుండి సంగ్రహించిన సంస్కృతశ్లోకాలకు చక్కని తెలుగు వివరణ మరొక విశేషము.

ఈ గ్రంథము రెండు భాగములుగా ఈగావారిపాలెం శ్రీవైఖానస ముద్రాక్షరశాలనందు 1923 సంవత్సరములో ప్రచురితమైనది.

వైఖానససంప్రదాయవిశిష్టాంశములతో కూడిన ఈ గ్రంథములను రెండింటిని కలిపి 1998లో తిరుమల తిరుపతి దేవస్థానముచే ప్రథమ ముద్రణగా ప్రచురించటం జరిగింది.

ఈ ద్వితీయముద్రణగా ప్రచురించటంలో వాక్య-పద-అక్షర దోషములను సంస్కరించి శుద్ధప్రతిని అందించిన తిరుపతి శ్రీవేఙ్కటేశ్వరవేదవిశ్వవిద్యాలయం కులపతులు వేదాచార్య ఆచార్య శ్రీసన్నిధానం సుదర్శనశర్మగారికి వీరి గౌరవసంపాదకత్వంలో గల వైఖానసవిద్వజ్జన సంపాదక సమితికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ గ్రంథం వైఖానస విజ్ఞాన సర్వస్వం కాగలదని

**శ్రీ డా. కె.యస్. జవహర్ రెడ్డి, I.A.S.,**
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

# విషయానుక్రమాణికా


| క్రమ సంఖ్య | | పుట సంఖ్య |
|---|---|---|
| **పూర్వభాగము** | | **1** |
| 1. | శ్రీవైకుంఠపురవర్ణనము | 2 |
| 2. | నారాయణుండు బ్రహ్మను సృష్టించుట | 4 |
| 3. | బ్రహ్మ నారాయణునిస్తుతించుట | 5 |
| 4. | బ్రహ్మ సృష్టిచేయుట | 7 |
| 5. | నారాయణుండు చతుర్ముఖునకర్చాసౌలభ్యమెరిగించుట | 8 |
| 6. | బ్రహ్మ నారాయణుని వేడుకొనుట | 9 |
| 7. | బ్రహ్మ విఖనసుని సృజించుట | 10 |
| 8. | విష్ణుండు విఖనసునకు జాతకర్మాదులొనరించుట | 16 |
| 9. | విష్ణుండు విఖనసుని తన్నారాధింప నియోగించుట | 17 |
| 10. | విష్ణుండు విఖనసునకు వృత్త్యాదుల నిర్ణయించుట | 18 |
| 11. | విష్ణుండు బ్రహ్మకు వైష్ణవ ధర్మంబులు చెప్పుట | 22 |
| 12. | మహర్షుల జన్మప్రకారము | 24 |
| 13. | విఖనసమహర్షి బదరీవనంబు చేరుట | 25 |
| 14. | బదరీవనమాహాత్మ్యము | 27 |
| 15. | అష్టాక్షరమంత్రార్థవివరణము | 28 |
| 16. | చరమశ్లోకార్థవివరణము | 30 |
| 17. | శ్రీవిఖనసునకు భృగుమరీచ్యత్రికశ్యపులు శిష్యులగుట | 34 |
| 18. | యోనిజత్వ ప్రాప్తిక్రమము | 36 |

**తా:** అటు తరువాత భగవంతుడాబ్రహ్మచే సృజింపబడి పాపసంశ్రితులయిన దేహులనుజూచి వీరు పాపనివృత్తులయి సంసారమును తరించి కైవల్య ప్రాప్తులెట్లగుదురని యాలోచించి దేవదేవుడైన జగన్నాధుండు దయారసము గలవాయడయి వీరలు నాలోకప్రాపులగుటకు నాయర్చనచేయుటకు మించిన యుపాయమింకొకటి లేదని నిశ్చయించెను.

## బ్రహ్మాండపురాణము, అర్థపంచకవివరణము
## అర్చావతారసూచిక, తృతీయాధ్యాయము

### 5. నారాయణుండు చతుర్ముఖునకర్చాసౌలభ్య మెరిగించుట

ఇట్లు నిశ్చయించి భక్తవత్సలుండైన హరి బ్రహ్మను జూచి యిట్లనియె. ఓకమలాసనా! వర్తమానకాలంబున నీచే సృజింపబడిన జీవకోటులలో నన్నారాధించువారుగాని మదారాధనోపాయజ్ఞేయులుగాని లేరు. ఆకారణము చేతనే నీ సృష్టియందు దుర్భిక్షాది దోషములు గలిగి దేహులు పాపసంశ్రితులై యున్నారు. నాయుపాసనము భూమియందు స్థాపించినచో నర్చించుటయే నాయుపాసన మనబడును. ఇంతకు మించిన యుపాయంబు లేదు. గావున నేనర్చాస్వరూపముతో భూమియందవతరించెదను. అందువలన లోకవృద్ధియు ముక్తియు గలుగ గలదు. నాకు పర, వ్యూహ, విభవ, అర్చ, అంతరాత్మలను నయిదు రూపములు గలవు. అందులో పర వ్యూహ స్వరూపములు అఖిలాండసృష్టి ప్రయోజనమయినవి. విభవము, వైభవముతో గూడి రాక్షస సంహారార్థమై ధరింపబడునది. అర్చ, ఉపాసనాపద్ధతి. అంతర్యామి, సకల జీవులయందు నిండి యుండునది. ఇట్టి రూపములలో పరవ్యూహాదులు కష్టసాధ్యములు. పూజా నమస్కారాదులచే సులభముగా ముక్తినిచ్చుటకు అర్చారూపమే యుక్తమైనది. ఇందుల సౌలభ్యమించుక నీకెరింగించెద నాలకింపుము. అర్చారూపధారి నయిన నాకొకసారి ప్రదక్షిణ మొనరించి వారు సర్వపాప విముక్తులగుదురు. రెండు ప్రదక్షిణములచే

శ్రీమద్విఖనసదేశికేంద్రాయ నమః

# శ్రీవైఖానసోపాఖ్యానము

# ఉత్తరభాగము

**శ్లో॥ శ్రీలక్ష్మీవల్లభారంభాం విఖనోముని మధ్యమామ్ ।**
**అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరామ్ ॥**

**తా:** లక్ష్మీనాయకుడైన నారాయణుడు మొదలు విఖనసమహర్షి మధ్యగా గలిగి బ్రహ్మోపదేశకర్తలైన ఆచార్యులవరకు గల మధ్యవారలందరు గురుపరంపరలోని వారలుగాన నాగురుపరంపరను గూర్చి నమస్కరించుచున్నాడను.

## 1. గురుపరంపరాక్రమము

**శ్లో॥ శ్రీమన్నారాయణదేవం లక్ష్మీయుక్తం సనాతనమ్ ।**
**విష్వక్సేనాభిదం శ్రీమద్విఖనోమునిమాశ్రయే ॥**
**ఏకాయనీమహాశాఖా మూలం పరమవైదికమ్ ।**
**భృగ్వాదీనాం వైష్ణవం యత్ శ్రీశాస్త్రముపదిష్టవాన్ ॥**

**తా:** విష్వక్సేన పదాభిధీయమానుడును లక్ష్మీసమేతుడును అయిన శ్రీమన్నారాయణదేవునియు, ఏకాయనీశాఖామూలమును, పరమవైదికమును, వైష్ణవమును అగు భగవచ్ఛాస్త్రమును భృగ్వాదిమహాఋషుల కుపదేశించిన శ్రీవిఖనసమునీంద్రులను ఆశ్రయించుచున్నాను.

**శ్లో॥ తచ్ఛిష్యాన్ వాలఖిల్యాదీన్ సనకాదీంశ్చ యోగినః ।**
**భృగుం మరీచిమత్రిం చ కశ్యపం చ మహామునిమ్ ।**
**వసిష్ఠం జమదగ్నిం చ దక్షమంగిరసం తథా ॥**

**తా:** ఆ విఖనసమునీంద్రులకు వాలఖిల్యాదులు సనకాదిమహాయోగులు భృగుమరీచ్యత్రికశ్యపులు, వసిష్ఠజమదగ్నిదక్షాంగిరసులును శిష్యులై యున్నారు.

**శ్లో॥ అమూర్తంచసమూర్తంచ ద్వివిధోపాసనముచ్యతే**
**అమూర్తమగ్నౌహోమం చ సమూర్తం బేరపూజనం.**

**తా :** అమూర్తమనియు సమూర్తమనియు నుపాసన రెండు విధములు. అగ్నియందు హోమము సేయుట అమూర్తార్చనమనియు విగ్రహారాధనము సమూర్తార్చనమనియు చెప్పబడుచున్నది. కావున విగ్రహారాధనయందు పండితులు

**1. వైఖానసాః**

**విఖనసమునినాప్రోక్తం సూత్రమధికృత్య తన్మార్గానుసారిణో వైఖానసాః. ఇతి మాహేశ్వరతీర్థః. రామాయణే.**

**తా :** విఖనసమునిచేత చెప్పబడిన సూత్రము ననుసరించి యా మార్గముగా నడుచువారలుగాన వైఖానసులు.

**2. బ్రహ్మవిదః**

నిరంతర భగవత్ కైంకర్య మహిమాతిశయంబున నెరింగిన పరబ్రహ్మము గలవారులు గావున బ్రహ్మవేత్తలు.

**3. యోగజ్ఞాః**

భగవత్ప్రాప్తి యోగము నెరింగిన వారలుగాన యోగజ్ఞులు.

**4. వైష్ణవోత్తమాః**

విష్ణుభక్తులందరు వైష్ణవులేయగుదురు. వారలలో సర్వదా భగవదారాధకులగుటచే వైష్ణవోత్తములు.

**5. విష్ణుప్రియాః**

1. విష్ణుమూర్తికి ప్రియమైన వారలు. 2. విష్ణువే ప్రియముగా గలవారలు. **ఓంనమోవిష్ణవే** అను నారక్షరములు గల విష్ణుమూర్తిమంత్రమును

**గర్భాలయప్రవేశే తు అన్యసూత్రద్విజాతయః**
**అష్టోత్తరశతశ్చైవ కలశైరభిషేచయేత్**
**ప్రమాదాత్స్పర్శనే చైవ సంప్రోక్షణమథాచరేత్**
**అజ్ఞానాదర్చనం కుర్యాత్ప్రతిష్ఠాం పునరాచరేత్ ॥**

**తా :** దేవాలయము గర్భగేహమందు బ్రాహ్మణుడైన నన్యసూత్రావలంబులు బ్రవేశించినచో నచ్చటనున్న మృద్భాండాదులను పరిత్యజించి తిరుగా పుణ్యాహము చేసికొని, అష్టోత్తరశతకలశోదకముచే నభిషేకమొనరించవలయును, ప్రమాదమువలన స్పృశించిరేని సంప్రోక్షణము చేసికొనవలయును, తెలియక నర్చించిరేని, తిరుగా ప్రతిష్ఠచేసికొనవలయును అని చెప్పుచున్న భృగువాక్యము ననుసరించి రామానుజులవారన్య సూత్రావలంబులగుటచే వారు స్పృశించిన దోషనివృత్తికై స్వామివారికి సంప్రోక్షణముగావించిరి. యనంతర మాస్వామివారు పరిపూర్ణకళలతో బ్రకాశించుటజూచి యచ్చటివారందరు వైఖానసమహిమంబున కత్యద్భుతమునొందిరి. రామానుజులవారును తాము స్పృశించిన దోషంబునకు సంప్రోక్షణము జేసిరనియు నందువలన తమకు గలిగిన పరాభవంబునకు మిక్కిలి ఖిన్నులై యెట్లయిన నీక్షేత్రమాక్రమించి పాంచరాత్రవిధానముచే నీస్వామివారి నర్చింపజేసి, స్వాధీనమైనంతవరకు వైఖానసములేకుండ సేయవలయునని నట్లు సేయనిచో తాము సేయందలించిన కార్యంబులు కొనసాగవనియు పగసాధింప బూనుకొనిరి. అట్టి పగసాధించుటకై శ్రీరంగాధిపతియైన తిరుమలాచార్యులవారిని కపటోపాయంబున జయించి శ్రీరంగక్షేత్రమాక్రమించిరి. ఇది యెల్లరకు దెలిసిన విషయమేయైనను రామానుజవిజయంబున నీవృత్తాంతము యథాక్రమంబుగ వ్రాయుట తమకు గౌరవహానియనియో మరియే కారణంబుననో శ్రీరంగమాక్రమించిరని మాత్రమే వ్రాసిరి. భగవత్స్వరూపులైన రామానుజులవారు నిర్హేతుకముగ తామనుభవించుచున్న

ఫలమనుభవింపనీయక వైఖానసులను దేవాలయమునుండి వెలువరించిరనుటయు నహేతుకముగానేరదు. ఇందును గురించి, జగన్నాథ రామానుజులసంవాదములో,

**ప్రపన్నామృతం 35 అధ్యాయము**

**శ్లో॥ తతో యతీంద్రః సంచింత్య లక్ష్మణార్యో జగద్గురుః ।**
**జగన్నాథార్చకాన్ సర్వాన్ సమానీయేదమబ్రవీత్ ॥**

**పాంచరాత్రాగమోక్తేన వర్త్మనార్చనపుంగవాః ।**
**పూజోత్సవాదికార్యాణి శ్రీహరేరఖిలాని చ ॥**

**ప్రకుర్వంత్యధునాస్సర్వే శ్రీరంగాదిస్థలేషు చ ।**
**పాంచరాత్రాగమే నైవ కృతం పూజాదికం హరేః ॥**

**తదక్షయఫలం మోక్షసాధనం చైతదేవ హి ।**
**అనేనైవ హి కర్తవ్యం ముఖ్యమాహుర్మనీషిణః ॥**

**యూయం తేన ప్రకారేణ జగన్నాథస్య చార్చకాః ।**
**పూజోత్సవాదికార్యాణి భక్త్యా ప్రకురుతాదరాత్ ।**
**న్యూనతా నాస్తి చైతేన పరం శ్రేయో భవిష్యతి ॥**

**తా :** యతీంద్రులవారు జగన్నాథస్వామివారి యర్చకుల నందరిని బిలచి వారలతోనిప్పుడు శ్రీరంగాదిస్థలములయందు పాంచరాత్రాగమప్రకారము పూజోత్సవాదులు జరుగుచున్నవి. అదియే ముఖ్యమైనదనియు అక్షయఫలప్రదమైనదనియు మోక్షసాధనమైనదనియు విద్వాంసులు చెప్పుచున్నారు. మీరుగూడ నీజగన్నాథస్వామివారి పూజోత్సవాదులు శ్రద్ధాభక్తులతో పాంచరాత్రాగమప్రకారమే చేయవలయు నందువలన న్యూనతలేదు. మిక్కిలి శ్రేయముగలదు. అని చెప్పుచున్నారు. తరువాత.

శ్రీమద్విఖనసమహాగురవేనమః

# శ్రీవైఖానస చరిత్రము

**శ్రీమాన్ వాడపల్లి కృష్ణమాచార్య విరచితము**

**శ్లో॥ నారాయణః పితాయస్య మాతాచాపిహరిప్రియా ।**
**భృగ్వాదిమునయశ్శిష్యాః తస్మై విఖనసేనమః ॥**

శ్రీమదనంతకళ్యాణ గుణగరిష్టుండును శంఖచక్రగదాధారుండును వైఖానసాభిధేయుండును నగు శ్రీమన్నారాయణుండఖిలజగత్సృష్టి కొరకు తన నాభికమలంబున చతుర్ముఖునియు, నాచతుర్ముఖునిచే సృజింపబడి సంసారసాగర నిమగ్నులై భగవన్మహిమంబుల నెరుంగజాలక మాయా మోహితచిత్తులగు జనంబుల కజ్ఞానంబువాపి భగవత్తత్వంబు బోధించుచు తదారాధనాదికంబుల నెరవేర్చుచుండుటకై తన హృదయకమలంబున శ్రీ విఖనసమహామునిపుంగవునియు సృజించి సృష్టిక్రమంబు చతుర్ముఖునకును, అర్చనాక్రమంబు విఖనసాచార్యులవారికిని, తెలియజెప్పె. అప్పుడబ్జభవుండ ఖిలలోకంబులును మన్వాదులను సృజించి స్వాయంభువమనువుం జూచి నీవు భూలోకంబున కేగి ప్రజావృద్ధి సేయుమన నతండు జలాక్రాంతమై భూమి గానరాకుండుటచే నివాసంబునకు స్థలంబుగానక బ్రహ్మకుంజెప్పె. అతండు హరింబ్రార్థించె. ఆ హరి యజ్ఞవరాహరూపము ధరించి భూమిని రసాతలంబు నుండి యుద్ధరించె. అప్పటికి జరుగుచున్నకార్తీక మాసంబున శుద్ధనవమిరోజున కృతయుగము ప్రవేశించినది. అటుతర్వాత స్వాయంభువమనువు, యీ శుద్ధద్వాదశియందు ప్రవేశించె. ఇందుకు ప్రమాణమేమనగా, కార్తీకశుద్ధ నవమి కృతయుగాది యనియు, నీశుద్ధద్వాదశి స్వాయంభువమన్వాదియనియు పంచాంగముల యందుదహరింపబడుచున్నది. ఇందు విషయమై శ్లోకరూపకమైన ప్రమాణములు ప్రస్తుతము సందర్భము కాకుండుటచే నుదహరింపలేదు. వత్సర నిర్దేశ్యము తెలియకున్నది. శ్రీ వైఖానస మహాఋషి స్వాయంభువ మనువుకాలమందు మొదటి యుగమున శుక్ల సంవత్సర శ్రావణ

సహస్రనామాధ్యాయములో **"వైఖానస్సామగాయనః దేవకీనందనః"** అని యున్నది. అనగా శ్రీమన్నారాయణుండు **వైఖానః సామగాయనః దేవకీ నందనః** అను విశేషణవిశిష్టుడై యున్నాడు. దేవకీనందనుడనుటచే కొందరికి మనుష్య మాత్రుడని యుద్దేశ్యము కలుగవచ్చును. హరివంశములో

**శ్లో॥ ఏషనారాయణ శ్రీమాన్ క్షీరార్ణవనికేతనః ।**
**నాగపర్యంకముత్సృజ్యహ్యాగతో మధురాపురీం ॥**

అని యున్నది. యిచ్చట నాగపర్యంకమును వదలి మధురాపురికి యీక్షీరార్ణవనికేతనుడగు నారాయణుడు వచ్చెనని చెప్పుచున్నది గాన దేవకీనందనుడగు శ్రీకృష్ణభగవానుడు సాక్షాన్నారాయణుడేయని తెలియదగినది. మరియు, అమరనిఘంటువులో **"దేవకీనందన శ్శౌరిః॥"** అని యున్నది గాన దేవకీనందనుడగు శ్రీకృష్ణభగవానులు సాక్షాన్నారాయణుడేయని తెలియదగినది. యీ నారాయణుని యాత్మకుగూడ విఖనస్ అను నామమున్నది. యిందుకు ప్రమాణము. ఆనందసంహితలో

**శ్లో॥ నారాయణస్య యశ్చాత్మా విఖనా ఇతివర్తతే ॥**

అని యున్నది. భాగవతము దశమస్కంధములో గోపికాగీతలలో **'విఖనసార్థితో విశ్వగుప్తయే॥'** అని యున్నది. యిచ్చట విఖనసాబ్రహ్మణా అని యున్నది. అనగా విఖనసా బ్రహ్మచేతను అని యిచ్చట యర్థము కలదు. గనుక శ్రీమహావిష్ణునకును చతుర్ముఖునకును విఖనసాభిధేయములు కలవని తెలియదగినది. మరియును వేదవిభాగము కన్న పూర్వమందుగల వేదసముదాయమునకు వైఖానస శాఖయని పేరుండినట్లును ఆవైఖానసశాఖను భగవంతుడు శ్రీవిఖనసునికుపదేశించినట్లును మరీచిప్రోక్తమైన యానందసంహిత యందు గలదు.

**శ్లో॥ యావత్సంమిళితావస్థా వేదానాం వ్యసనాత్పురా ।**
**తాంతు వైఖానసీం శాఖామాదావధ్యాపయన్మునిమ్ ॥**

అని యున్నది. యిందు మునియనుటచే కథాసందర్భార్థమున వచ్చిన మునిశబ్దము గనుక శ్రీవిఖనస మహామునియనియే చెప్పవలెను. వేదసముదాయమునకు వైఖానసశాఖ యని పేరుండుటయును, ఆవైఖానసశాఖ నాధారముజేసుకొని వైఖానస ఋషి సూత్రము రచించుటచే నీఋషిచెప్పిన సూత్రమునకే వైఖానస సూత్రమని పేరు. **శ్లో॥ శ్రౌతం వైఖానసం ప్రోక్తం ॥** అని పద్మపురాణంబునగలదు. అర్థము – వైఖానస సూత్రము శ్రౌతమును చెప్పును. అనగా వైఖానస సూత్రము వేదసమ్మతమైనదని భావము. యీ సూత్రానుష్ఠాతలందరు వైఖానసులని చెప్పబడుదురు. యీ వైఖానసఋషి వానప్రస్థాశ్రమధర్మములు తమ సూత్రమందు చెప్పెను.

అవియెట్లనిన, ప్రమాణము వైద్యనాథదీక్షితీయం వర్ణాశ్రమాచారకాండలో వానప్రస్థాశ్రమవిధిలో

**శ్లో॥ పుష్పమూలఫలైర్వాపి కేవలైర్వర్తయేత్సదా ।**
**కాలపక్వైస్స్వయం శీర్ణైర్వైఖానసమతేస్థితః ॥**

**విఖనసాప్రోక్తం సూత్రం వైఖానసం తత్ర హి వానప్రస్థధర్మస్య పూర్ణ ఉపదేశః** ॥ అని యున్నది. అనగా వానప్రస్థులు కాలపక్వములై స్వయముగా వ్రాలిన పుష్పములచేతను కందమూలఫలములచేతను యెల్లప్పుడు వర్తించతగినదని వైఖానససూత్రమందు కలదు. గనుక వానప్రస్థాశ్రమ స్వీకారమునకు వైఖానససూత్రమే ముఖ్యాధారమైయున్న కారణముచే వానప్రస్థులు వైఖానసులని జెప్పబడుదురు. మరియును, సచరాచరస్వరూపుడగు శ్రీ మహావిష్ణుని యాత్మకు విఖనస అను నామధేయముండుటయును, ఆయాత్మవలన జనించిన ఋషికి విఖనస అను నామధేయము చేయుటయును ఆవిఖనసమునిచే చెప్పబడిన సూత్రము వైఖానసమని చెప్పబడుటయును, ఆ వైఖానససూత్రమందు వానప్రస్థాశ్రమవిధి యుండుటయును. ఆ ప్రకారము వానప్రస్థాశ్రమస్వీకారము

చేయుటయును, యీవిఖానసఋషియును శిష్యులును వనములయందే సంచరించుచు వానప్రస్థులుగా నుండుటయును వీరియాశ్రమస్థులకు వీరిసూత్రానుష్ఠాతలకును వైఖానసులనియు వానప్రస్థులనియు పేరుగలిగినది. మరియుననేకచోటుల వైఖానస ఋషులనియు నుదాహరణములు గలవు. వైఖానసఋషి తనశిష్యులతో నైమిశారణ్య క్షేత్రమును ప్రవేశించి తపోనిష్ఠాగరిష్టులై యున్నారుగనుక ఋషిపర్యాయములు గలిగినవి. యీవైఖానసఋషి తనశిష్యులతోకూడ స్వాయంభువమనువు కాలములో భూలోకమున నైమిశారణ్యమునకువచ్చి వైవస్వతమనువు కాలమువరకు నెచ్చటనెచ్చట నుండిరో తెలియకున్నది. దిలీపమహారాజునకు వైఖానసఋషి కనుపించినట్టును, ఆవైఖానసఋషిని దిలీపుడు మాఘస్నాన మాహాత్మ్యమడిగినట్లును, తెలుగు పద్మపురాణంబున గలదు. యీ దిలీపునకు శ్రీరామమూర్తి అయిదవ పురుషుడైనట్లును, తెలుగు పద్మపురాణంబున గలదు. యీ దిలీపునకు శ్రీరామమూర్తి అయిదవ పురుషుడైనట్టు మహాకవి కాళిదాసకృతమగు రఘువంశంబున జెప్పబడినది. యీ శ్రీరామమూర్తి వైవస్వతమన్వంతరమున నైదవత్రేతాయుగ మందవతరించినట్టు శ్రీరామకాలనిర్ణయ బోధినియందు గనుపించుచున్నది. గాన దిలీపమహారాజంతకు పైవాడు గావలెను. అటుతరువాత నీవైఖానసులు రామాయణ కాలమునాటికి తూర్పున సౌమనస శిఖరమందును ఉత్తరదిశయందు మైనాకమునకవ్వల నొక యాశ్రమమందును కలరనియు, శరభంగాశ్రమమందున్న శ్రీరామమూర్తిని దర్శింపవచ్చిరనియు, మైనాకమున కవ్వల వైఖానససరస్సు కలదనియును, వసిష్ఠాశ్రమమందుండిరనియు, నీవిధములైన ప్రమాణములు శ్రీమద్రామాయణంబున గనుపించుచున్నవి. రామాయణకథ జరిగి యిప్పటికి యిరువదిమూడు మహాయుగములైనది. వైఖానసులుత్తరమున మైనాకమునకవ్వలనున్నట్టుప్రమాణము. రామాయణం కిష్కింధ కాండలో 43వ సర్గలో 32-33 శ్లోకములు. 32॥

**శ్లో॥ తందేశం సమతిక్రమ్య ఆశ్రమం సిద్ధసేవితం ।**
**సిద్ధావైఖానసాస్తత్ర వాలఖిల్యాశ్చతాపసా ॥**
**వంద్యాస్తేతు తపస్సిద్ధా స్తపసావీతకల్మషా ।**
**ప్రష్టవ్యాశ్చాపి సీతాయాః ప్రవృత్తిం వినయాన్వితైః ॥**

అని యున్నది. అనగా ఆ దేశమును దాటిపోగా సిద్ధసేవితమగు నొక యాశ్రమముగలదు. అందు అణిమాద్యష్టైశ్వర్యములు గలవారలును, దవస్సంపన్నులును, నగు వైఖానసులును వాలఖిల్యులును, వసించియుందురు. తపోబలంబున నణిమాద్యష్టసిద్ధులను బొంది పాపరహితులైయున్న యమ్మహాత్ములకు మీరవశ్యము నమస్కరించి వినయపూర్వకముగా సీతాదేవి వృత్తాంతమడుగవలయునని సీతాన్వేషణార్థమై యుత్తరదిశకు బంపిన శతబలి మొదలగు వానరులతో సుగ్రీవుడు చెప్పి పంపినాడు గాన నాసమయమున కచ్చటనుండిరని తేలుచున్నది. మరియు నచ్చట వైఖానససరస్సుకలదని కూడ వక్కాణించుచున్నాడు. యీసర్గలోనే 34వ శ్లోకము॥

**హేమపుష్కరసంఛన్నం తస్మిన్ వైఖానసం సరః ।**
**తరుణాదిత్యసంకాశైర్హంసైః ప్రచలితంశుభైః ॥**

అని యున్నది. అనగా లేతసూర్యునివలె ప్రకాశించుచున్నట్టియు, శుభకరములగు హంసలచే కదల్చబడుచున్నట్టియు, బంగారునీరుగల వైఖానస సరస్సచ్చట నున్నదని చెప్పినాడు. ఇది వైఖానససరస్సని చెప్పబడుటకు కారణము వీరానమీపమున నుండుటయును, దానియుపయోగమును వీరుజెందుట యునుగాతోచును. వైఖానసులకుపయోగమగుచున్న సరస్సు గనుక వైఖానససరస్సని పేరు రావచ్చును. ఇట్లే వాడుకవల్లను, భుక్తమువల్లను అనుభవమువల్లను సార్థకమైన నామధేయములనేకములుగలవు. (ఉదాహరణము) (భారతవర్షము)

(భరతఖండము) (హిందూదేశము అనునవి) తూర్పుదిక్కున సౌమనసశిఖరమందున్నట్లు ప్రమాణము రామాయణం కిష్కింధాకాండలో 40వ సర్గలో 60

**శ్లో॥ తత్ర వైఖానసానామ వాలఖిల్యామహర్షయః ।**
**ప్రకాశమానాదృశ్యన్తే సూర్యవర్ణా స్తపశ్వినః ॥**

అని యున్నది. అనగా అసౌమనసశిఖరమందు మహాతపస్సంపన్నులై సూర్యునకుంబోలితేజంబున రాజిల్లుచుండు వైఖానసులును వాలఖిల్యులును అను మహర్షులు దేదీప్యమానులై కానంబడుదురు. అని సీతాన్వేషణార్థమై తూర్పుదిశకు బంపిన వినతునితో సుగ్రీవుడు చెప్పినాడు. గాన నాసమయమందచ్చట నుండిరని తేలుచ్నుది.

**శరభంగాశ్రమమందున్న శ్రీరామమూర్తిని దర్శింపవచ్చినట్లు ప్రమాణము.** రామాయణం అరణ్యకాండలో 6వ సర్గలో 1-2 శ్లోకములు.

**శరభంగే దివంయాతే మునిసంఘాస్సమాగతా ।**
**అభ్యగచ్ఛన్కాకుత్థ్సం రామం జ్వలితతేజసమ్**
**వైఖానసావాలఖిల్యాస్సంప్రక్షాళా మరీచిపాః ॥**

అని యున్నది. అనగా శరభంగమహాముని పరమపదించినప్పుడు వైఖానసులు వాలఖిల్యులు సంప్రక్షాళులు మరీచిపులు మొదలగుమునులు రామదర్శనార్థమై వచ్చిరనియున్నది. గాన నాసమయమున కచ్చట నుండిరని యోచించదగియున్నది. యీ శ్లోకములలో (వైఖానసా) అను శబ్దమునకు మాహేశ్వరతీర్థులవారు **'విఖనసమునినాప్రోక్తం సూత్రమధికృత్య తన్మార్గా నుసారిణోవైఖానసా'** అని వ్రాసినవారు అనగా విఖనసమునిచే చెప్పబడిన సూత్రమునవలంబించి యామార్గముననుసరించినవారలందరు వైఖానసులని స్పష్టముగా వ్యాఖ్యానములో వ్రాసినారుగాన నిందువలన వైఖానసనులని చెప్పబడువారందరు విఖనసముని చెప్పిన సూత్రావలంబులేయని తెలియదగినది.

వసిష్ఠాశ్రమమందున్నట్టు ప్రమాణము. రామాయణం బాలకాండలో 51వ సర్గలో 27వ శ్లోకము.

**ఋషిభిర్వాలఖిల్యైశ్చ జపహోమపరాయణైః।**
**అన్యైర్వైఖానసైశ్చైవసమంతాదుపశోభితం ॥**

అని యున్నది. అనగా వసిష్ఠాశ్రమము జపహోమపరాయణులగు వైఖానసులచేతను వాలఖిల్యులచేతను, అంతటను ప్రకాశించుచున్నదని యర్థము. ఇవి వైవస్వతాంతర పంచమ త్రేతాయుగ ప్రమాణములు. యీ వైవస్వతాంతరమున ఇరువదియెనిమిదవ మహాయుగమున ప్రమాణములు. యీవైవస్వతాంతరమున ఇరువదియెనిమిదవ మహాయుగమున ద్వాపరమందు కామ్యకాది వనంబుల యందున్నట్లు ప్రమాణములు శ్రీమహాభారతమువల్ల తెలియబడుచున్నవి. అవియెట్లనిన (భారతం. అరణ్యపర్వంలో 8వ అధ్యాయంలో 16వశ్లోకం)

**వైఖానసానాం సిద్ధానామృషీణామాశ్రమ ప్రియః ॥**

అనగా సిద్ధులైన వైఖానస ఋషులకు ప్రియమైన ఆశ్రమములచ్చట నున్నవని కథాసందర్భమున ధర్మరాజుతో ధౌమ్యులవారు చెప్పినారు. మరియును శ్రీమహాభారతం అరణ్యపర్వాంతర్గత తీర్థయాత్రా పర్వములో ఋష్యశృంగోపాఖ్యానములో 113వ అధ్యాయములో 14–15–16 శ్లో॥ యుధిష్ఠిరుడు లోమశుని గూర్చి చెప్పుచున్నాడు. 14

**శ్లో॥ ఉపస్పృశ్యేహ విధివదస్యాం నద్యాం తపోబలాత్ ।**
**మానుషాదస్మి విషయాదపేతః పశ్యలోమశ ॥**
**సర్వాన్ లోకాన్ ప్రపశ్యామి ప్రసాదాత్తవసువ్రత ।**
**వైఖానసానాం జపతామేషశబ్దో మహాత్మనామ్ ॥**

అనియున్నది. అనగా యీనదియందాచమనముచేసి ఈ నదియనగా నప్పుడు వైతరణియను నదియొద్దనున్నారు. గాన యీనది అని చెప్పుచున్నాడు.

తపోబలముచే మానుష విషయముల నుండి విడువబడితిని. ఓలోమశమహామునీ! నీయనుగ్రహముచే సర్వలోకముల చూచుచున్నాను చూడుము. తపస్సంపన్నులును, మహాత్ములునగు వైఖానసుల ధ్వని అని చెప్పినాడు. 16

**శ్లో॥ త్రిశతం వై సహస్రాణి యోజనానాం యుధిష్ఠిర**
**తత్రధ్వనింశృణోష్యేనం తూష్ణీమాస్వ విశాంపతే॥**

అని లోమశుడు ధర్మరాజుతో తిరుగా జవాబు చెప్పినాడు. యెట్లనగా భా॥ ఓ ధర్మరాజా। ఈ వైఖానసుల ధ్వనిని నీవు మూడులక్షలయోజనముల దూరములో వినుచుంటివి. యూరకుండుము అని చెప్పినాడు. అనగా ఓ ధర్మరాజా! నీవు పైన చెప్పిన నదియందాచమనము చేసి, పుణ్యస్వరూపుడవైతివిగనుక యిచ్చటకు మూడు లక్షల యోజనముల దూరములోనున్న వైఖానసుల శబ్దములు నీకు వినుపించుచున్నవి. యూరకుండుమింకను వినుపింపగలవని భావము లోమశుడు ధర్మరాజుతో చెప్పినాడు. యిచ్చట మూడు లక్షల యోజనములలో నున్న ధ్వని వినుపించుచున్నదని చెప్పుటచే వ్యత్యాసముగా కనుపించునుగాని, ఆ నదియందాచమించుటచే దూరదృష్టి దూరశ్రవణములలవడునని యెరుంగవలయును. మరియును ఈ పర్వములోనే 125వ అధ్యాయంలో 17-18 శ్లోకములు.

**శ్లో॥ చైత్యాశ్చైతేబహువిధా స్త్రిదశానాంయుధిష్ఠిర**
**ఏతశ్చంద్రమసస్తీర్థమృషయః పర్యుపాసతే॥**
**వైఖానసా వాలఖిల్యా పావకావాయుభోజనా॥**

అనగా ఓ ధర్మారాజా! అనేక విధములైన ఈ యజ్ఞశాలలు దేవతలవి. ఇది చంద్రమస తీర్థము. దీనిని పరమపవిత్రులును, వాయుభోజనులును, ఋషులును, అయిన వైఖానసులును, వాలఖిల్యులును, సేవించుచున్నారు.

అని ధర్మరాజునకు లోమశుడు చెప్పుచున్నాడు. గాన ఈ ప్రమాణము వలన భారతకాలమునాటికి సర్వత్ర సంచరించుచుండిరని తెలియవలసి యున్నది. ఇందు విషయమై ఇంకను చాలాప్రమాణములు గలవు. గ్రంథవిస్తరభీతిచే నిందుదహరించలేదు. ఇంక వైఖానసఋషి యెంతకాలమై తనశిష్యులతో భూలోకమునకు వచ్చెనని విచారింపవలసియున్నది. ఈ ఋషి స్వాయంభువమనువు కాలములోనే అనగా 1-2 సంవత్సరములు తక్కువగా స్వాయంభువ మనువుతో సమానముగా భూలోకమును ప్రవేశించెనుగాన స్వాయంభువమన్వాది మొదలుకొని ఇప్పటికి జరిగిన మన్వంతరములు యుగములు సంవత్సరములు ఇంచుమించుగా నిందుదహరింపబడినవి :

కృతయుగ ప్రమాణము 17,28,000 పది ఏడులక్షల ఇరువదియెనిమిదివేలు.

త్రేతాయుగ ప్రమాణము 12,96,000 పండ్రెండులక్షలతొంబదియారు వేలు.

ద్వాపరయుగప్రమాణము 8,64,000 యెనిమిది లక్షల ఆరువదినాల్గు వేలు.

కలియుగ ప్రమాణము 4,32,000 నాల్గు లక్షల ముప్పది రెండువేలు.

వెరశి 43,20,000 నలుబదిమూడు లక్షలయిరువది వేలు.

ఈ మొత్తమొక మహాయుగమనబడును. ఇట్టి మహాయుగములు డెబ్బదియొక్కటి జరిగిన నొక మన్వంతరము.

మన్వంతర ప్రమాణము 30,67,20,000 ముప్పదికోట్ల అరువది యేడు లక్షల ఇరువది వేలు.

ఇట్టి మన్వంతరము లీవర కారు గతించినవి.

ఆమన్వంతరముల వివరము.

1. స్వాయంభువమనువు 2. స్వారోచిషమనువు 3. ఉత్తమమనువు 4. తామసమనువు 5. రైవతమనువు 6. చాక్షుషమనువు.

ఈయార్గురు మనువులకు గతించిన సంవత్సరములు.

1,84,03,20,000 ఒక యర్బుదము ఎనుబదినాల్గుకోట్ల మూడులక్షల ఇరువది వేలు.

ప్రస్తుతము జరుగుచున్నది వైవస్వతమన్వంతరము ఏడవది. ఇందుకు ప్రమాణము (మహాసంకల్పము) సప్తమే వైవస్వతమన్వంతరే అని యున్నది. ఈ వైవస్వత మన్వంతరమునకు జరుగవలసిన డెబ్బదియొక్క మహాయుగములకు నిప్పట్కి జరిగినవి ఇరువదియేడు మహాయుగములు. ప్రస్తుతము జరగుచున్నది ఇరువదియెనిమిదవ మహాయుగమునకు గడపటిదగు కలియుగము. ఇందుకు ప్రమాణము (మహాసంకల్పము) **అష్టావింశతి తమే మహాయుగే కలియుగే** అని యున్నది. ఈ యిరువదియెనిమిదవ మహాయుగములో నిప్పటికి జరిగిన సంవత్సరములు 12,05,33,012 పండ్రెండు కోట్ల ఐదులక్షల ముప్పదిమూడు వేల పండ్రెండు అని తోచబడుచున్నదిగాన స్వాయంభువమన్వాది యింతవరకు జరిగిన సంవత్సరములు.

1,96,08,53,012 ఒక యర్బుదము తొంబది ఆరుకోట్ల ఎనిమిదిలక్షల యేబది మూడువేల పండ్రెండు.

శ్రీ వైఖానస మహాఋషిగూడ లోకసృష్టికి పూర్వమే శ్రీమహావిష్ణువు వలన సృజింపబడెను. ఇందుకు ప్రమాణం ఆనందసంహిత

శ్లో॥ **బ్రహ్మాణం ప్రవదద్విష్ణురుద్యుక్తం సృష్టికర్మణి ।**
**మునిశ్రేష్ఠో మయాసృష్టో మత్కార్యకరణక్షమ ॥**
**పూర్వమేవ మయాసృష్టే ॥** అని యున్నది.

అనగా నాకార్యములజేయ సమర్థుడగు ముని లోకసృష్టికి పూర్వమే నాచే సృజింపబడెనని సృష్టి చేయుటకు యత్నించుచున్న బ్రహ్మతో శ్రీమహావిష్ణువానతిచ్చె. గాన నీమహాఋషి లోకసృష్టికి పూర్వమే భగవంతునివలన సృజింపబడి స్వాయంభువమనువుకాలమందు భూలోకమునకు వచ్చెను. అది మొదలు 1, 2 తక్కువగా

స్వాయంభువమనువు ప్రవేశించినది మొదలు జరిగిన సంవత్సరపరిమితమే ఈ మహాఋషి కాలనిర్ణయమని తోచుచున్నది.

**పరాత్పరవిషయము**

సంధ్యావందనమున (కాదిని) **కేశవ నారాయణయని చతుర్వింశతి** భగవన్నామము లుచ్చరించుటయును శరీరశుద్ధికి పుండరీకాక్షస్మరణము సేయుటయును సంధ్యాంతమున **సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి** యను ప్రమాణముచే యేదేవునకు నమస్కరించినను కేశవునిగూర్చి యా నమస్కృతి పొందుటయును, వేదారంభమందు (హరి, ఓం॥) అనుటయు వేదాధ్యయనాంతమందు **శ్రీకృష్ణార్పణమస్తు** (అనుటయు) సన్యాసులగు త్రిమతములవారికి నారాయణస్మరణమే యుపాధేయమగుటవలనను **మంత్రమధ్యే క్రియామధ్యే విష్ణు స్మరణపూర్వకం** అనియు **విష్ణుర్విష్ణుర్విష్ణుర్విష్ణుః,** అని విష్ణుస్మరణము సేయుటవలనను **శ్రాద్ధసంరక్షక శ్రీమహావిష్ణోః** అనుటయును గయయందు విష్ణుపాదమున వేసిన పిండముచే పితరులు మోక్షము నొందుటయును శ్రాద్ధానంతరం **శ్రీవాసుదేవజనార్ధనః ప్రీయతాం** అనుటయును శ్రీగోవింద గోవిందయని సంకల్పము చేయుటయును **నారాయణ నమస్తేఽస్తు శంఖచక్రగదాధర** అని యపరమందుచ్చరించుటయును **శ్రీమహావిష్ణోరాజ్ఞయా** అనుటయును సర్వకార్యముల క్రియాసమర్పణ కాలములయందు **శ్రీవాసుదేవజనార్దనః ప్రియతాం** అనుటయును ఆపత్సమయమందు శ్రీకృష్ణకృష్ణయని కృష్ణస్మరణము సేయుటయును **నావిష్ణుః పృధివీపతిః** అను న్యాయముచే విష్ణ్వంశలేనియెడల సర్వాధికారము రాదనే శాస్త్రమువలనను, సర్వజగత్పావనియగు మహాగంగ విష్ణుపాదముల యందు జన్మించుటయును, **సర్వం విష్ణుమయం జగత్ ॥** అనుటచేతనన్నూ, యీ మొదలగుననేక ప్రమాణములచే శ్రీ మహావిష్ణువు పరాత్పరుండని నిశ్చయమగుచున్నది. యిట్టి మహాపురుషుని యనుగ్రహముచే నఖిల

ఆకూతియందు గర్గునివలన యజ్ఞుండనువాడై జనియించి యమాది దేవతలంగూడి స్వాయంభువమన్వంతరంబు రక్షించె. యిది మొదటి మన్వంతరము. (స్వారోచిష మన్వంతరము) రెండవది యిందు వేదశిరుండను బ్రాహ్మణునకును వాని భార్యయగు దుషిలయను నామెకును బుత్రుండై జనియించి విభుడను నామధేయముగలవాడై యనేక ఋషులతోగూడి బ్రహ్మచర్యవ్రతంబు జేయుచు స్వారోచిషమన్వంతరంబు రక్షించె. (ఉత్తమమన్వంతరము) మూడవది. ఈ యుత్తమమనువు స్వాయంభువమనువు కుమారుడగు ప్రియవ్రతుని కుమారుడు అనగా స్వాయంభువమనువు మనుమడు. యితడు ధర్మునకును సూనృతకును బుట్టి సత్యసేనుడను నామంబు ధరియించి దుర్మార్గులగు రాక్షసుల జయించి ధర్మము గాపాడి మూడవదియగు ఉత్తమ మన్వంతరము రక్షించెను. తామసమన్వంతరము నాల్గవది యీతామసమనువు ఉత్తమమనువునకు దమ్ముడు. యీమనువుకాలంబున భగవంతుడు వైకుంఠపురంబు నుండి వెడలివచ్చి గజేంద్ర మోక్షణంబు గావించె. తరువాత హరిమేధుడనువానికి హరిణియను భార్యయందు త్రిశిఖనాముడై యవతరించి యీమన్వంతరంబు రక్షించె. రైవతమన్వంతరము అయిదవది. యీ రైవతమనువు తామసమనువు తమ్ముడు. యీ మనువుకాలంబున భగవంతుడు శుభ్రునకును యతని భార్యయగు వైకుంఠ అను నామెకును పుత్రుడై వైకుంఠుడను నామంబువహించి భూమియందు వైకుంఠమనియెడు లోకంబుగల్పించె. చాక్షుషమన్వంతరము ఆరవది ఈ మనువు చక్షుష్ అనువాని కొమారుడు. ఈమన్వంతరంబున భగవంతుడు సంభూతికి నాత్మజుడై పుట్టి ఈమన్వంతరంబంతయు రక్షించె. మరియు నీభగవంతుడు ఈమన్వంతరమందు మేరుదేవియందు నాభియనువానికి బుత్రుడై యురుక్రముండనం బ్రసిద్ధుండై విద్వజ్జనులకు బరమహంసమార్గంబు బ్రకటించె. ఇది యెనిమిదవ యవతారంబుగా భాగవతంబున జెప్పబడుచున్నది. స్వారోచిష ఉత్తమ తామసరైవత మన్వంతరములలోని యవతారంబులీ ఇరువదియొక్క యవతారంబులలోజేర్చి భాగవతంబున

నీకథలో జెప్పలేదు గనుక వాటికి సంఖ్య వేయలేదు. తొమ్మిదవ జన్మంబున ఋషులచేత గోరంబడి పృథు చక్రవర్తియై యవతరించి భూమిని ధేనువుంజేసి సమస్త వస్తువులం బిదికె. ఇది చాక్షుష మన్వంతరము. వైవస్వతమన్వంతరము ఏడవది. ఈ మన్వంతరమునకు మొదట ఈ మనువు ప్రవేశించుటకు చాక్షషమన్వంతరాంతమున జలగతమైన భూమిని యుద్ధరించుటకు మత్స్యావతారమెత్తి భూమి నుద్ధరించి వైవస్వత మనువును నిలిపె. ఇది పదియవ యవతారము. పదునొకండవమారు కూర్మావతారుండై సుధాబ్ధిమగ్నంబగు మంథరాచలంబును దన పృష్ఠభాగంబుననెత్తె. పథ్రెండవమారు ధన్వంతరియై సురాసురమధ్యమాన క్షీరపాధోధిమధ్య భాగంబున నమృతకలశహస్తుండై వెడలె. పదమూడవమారు మోహినీ వేషంబున సురాసురులకు నమృతంబు బంచి యిచ్చె. (బదునాల్గవదియగు) నరసింహరూపంబున హిరణ్యకశ్యపుని సంహరించె. బదునేనవదియైన కపట వామనావతారంబున బలిచక్రవర్తిని పదత్రయంబు భూమి యాచించి మూడు లోకంబుల నాక్రమించె. (పదునారవదియైన) భార్గవరామాకృతిని గుపిత భావంబుదాల్చి బ్రాహ్మణ ద్రోహులైన రాజుల నిరువదియొకమారు వధియించి భూమిని క్షత్రియశూన్యంబు గావించెను. (పదునేడవదియైన) వేదవ్యాసాకృతిని అల్పమతులైన పురుషులం గరుణించి వేదవృక్షంబునకు శాఖలేర్పరిచె. అనగా నీరూపంబుచే వేదమును ఋగ్యజు స్సామాధర్వణంబులుగా విభాగించె. నింతకుబూర్వము వేదరాశికి వైఖానసశాఖియనిపేరుండినట్లు ఆనందసంహితయందు గనబడుచున్నది. ప్రమాణము

**శ్లో॥ యావత్సంమిళితావస్థా వేదానాం**
**వ్యసనాత్పురా తాంతు వైఖానసీంశాఖాం ॥**

అని యున్నది. (పదునెనిమిదవదియైన) శ్రీరామాభిధానంబున దేవకార్యార్థంబు రాజత్వంబునొంది నముద్రనిగ్రహాది పరాక్రమంబులాచరించె. పందొమ్మిదియిరువది యవతారములగు బలరామ

కృష్ణావతారంబులచే యదువంశంబునంబుట్టి విశ్వంభరాభారంబు నివారించె ఇరువది యొక్కటియగు బుద్ధదేవుని నామంబున మధ్యగయాప్రదేశంబున అనగా, మధ్యగయజాజిపురము, యీపురము శ్రీజగన్నాధము వద్దనున్నది. ఈమధ్యగయాప్రదేశమనగా శ్రీజగన్నాథమున నవతరించు అనంతరము కలియుగావసానంబున తామ్రపర్ణీ తీరంబున శంబళగ్రామంబున విష్ణుయశుండును బ్రాహ్మణునకు గల్కియను నామధేయుండై యవతరించి దుర్మార్గులను సంహరించి ధర్మములు నిలుపగలడు. ఈ యవతారము వైవస్వతమన్వంతరాంత్యమున జరుగును. అంతటితో వైవస్వతాంతరమాఖరగును. ఇమ్మహాపురుషుడగు శ్రీనారాయణ దేవుండు తనపాదపద్మంబులే యాధారముగా భావించి సర్వకాలములయందును ధ్యానమావాహనాదికంబులచే నర్చించుచుండు మహాభక్తుల హృదయకమలవాసియై యాభక్తుల ననవరతము గాపాడుచుండు. నీకారణముచే శ్రీమహావిష్ణునర్చించువారు సకలకర్మ నిర్ముక్తులై భగవత్తేజంబున రాజిల్లుచుందురు ఈవైఖానసమహాఋషి చరిత్రము ధ్రువపరుచుటకింకను కొన్ని ప్రమాణములతో వ్రాయవలసియున్నది. ఇందులేఖక ప్రమాదాదులు చదువరులు మన్నింప బ్రార్థితులు. **వి.పక్షి. పరమాత్మనోః॥** అని నిఘంటువుండుటచేత వి, శబ్దమునకు పరమాత్మ (బ్రహ్మమర్థము) ఖనయనగా విచారము, (బ్రహ్మవిచారము) విఖనశ్శబ్దమునకు, బ్రహ్మవిదుడని యర్థము **"బ్రహ్మవిద్బ్రహ్మైవభవతి"** అని ఉపనిషత్ప్రమాణముండుటచేత విఖనుడు బ్రహ్మమయుడు అని భావము. ఇది మహర్షిపరమని యభియుక్తులు చెప్పుచున్నారు.

శ్లో॥ నటవిట గాయక చాటుకరై ర్యువతి జనైస్సహ భృత్యగణైః ।
మధురాపురి సముదా పరయా సదసి మనోహర భూమితలే ॥ 5

రమమాణే వాసుదేవే లీలామానుష విగ్రహే ।
దూతం సంప్రేషయామాసుస్త్రిదశా దానవార్దితాః ॥ 6

**తా :** నటులతోడను విటులతోడను గాయకులతోడను చారులతోడను యువతిజనులతోడను భృత్యులతోడను మధురాపురమున మనోహరప్రదేశమగు సభాస్థలంబున లీలామానుష విగ్రహుండగు వాసుదేవుండు విహరించుచుండగ దేవతలు రాక్షసులచే కొట్టబడి యొక దూతనాకృష్ణునియొద్దకంపిరి.

శ్లో॥ కృష్ణ! కృష్ణ! మహాబాహో! పురాణ పురుషోత్తమ ।
వేదవేద్య జగద్వంద్య దీనబంధో దయానిధే ॥ 7

నమస్తే విశ్వరూపాయ సృష్టిస్థిత్యంత హేతవే ।
శరణం త్వాం వయం ప్రాప్తాశ్శరణ్యం శరణార్థినః ॥ 8

రక్షకోఽసి రణే దీనాన్ ప్రణతార్తిహరాచ్యుత ।
త్వమేవ గతిరస్మాకం హతానాం దానవైరిహ ॥ 9

మాదృశార్తావనార్థంహి భవదాగమనం ప్రభో! ।
త్వత్పాదపద్మ ప్రణతానస్మాంస్త్వం పాలయాంజసా ॥ 10

**తా :** ఓ కృష్ణా! కృష్ణా! దీర్ఘబాహో పురాణపురుషోత్తమ వేదవేద్య జగద్వంద్య దీనబాంధవ దయాకర విశ్వస్వరూప సృష్టిస్థిత్యంతకారణ శరణార్థులకు రక్షకుడవైన నిన్ను మేము శరణుబొందితిమి. యుద్ధమునందు దీనులమై నమస్కరించుచున్న మాకు నీవే రక్షకుడవు. దానవులచే గొట్టబడిన మాకు నీవే గతియని నమస్కరించుచున్నాము. మావంటివారల రక్షించుటకే నీవు వచ్చియుంటివి. నీ పాదపద్మములకు నమస్కరించుచున్న మమ్ములను నీవు శీఘ్రముగ బాలింపుము.

**శ్లో॥ సఖీజన వచశ్శృత్వా ప్రియమీర్ష్యా కషాయితా ।**
**బభూవచ సుతీక్ష్ణేన విరహేణ సమాకులా ॥ 16**

**తా :** అని యిట్లు సఖురాండ్రు చెప్పిన మాటలను విని రుక్మిణీదేవి ప్రియుని యందీర్ష్యయు గోపమును గలిగి తీవ్రమైన విరహముతో.

**శ్లో॥ మందిరద్వారమాశ్రిత్య ప్రియాగమనకాంక్షిణీ ।**
**తస్థౌ హరిప్రియా నిత్యమిందీవరదళేక్షణా ॥ 17**

**చరణకమల కాంత్యా దేహళీమర్చయంతీ**
**కనకమయ కవాటం పాణినా చాలయంతీ ।**
**కువలయమయమక్షా తోరణం పూరయంతీ**
**వరతనురియమాసీన్మందిరస్యేవలక్ష్మీః ॥ 18**

**తా :** ప్రియాగమనమును కోరుచు మందిరద్వారము నాశ్రయించి చరణకమలకాంతిచే ద్వారబంధమును పూజించుచు బంగారు కవాటమును చేతితోగదల్చుచు కలువపూవులతో గట్టబడిన తోరణమును గండ్లతోజూచుచు మందిరంబున మహాలక్ష్మివలె నా రుక్మిణీదేవి యుండె.

**శ్లో॥ ఏవం స్థితాయాం విరహాతురాయాం**
**హరిప్రియాయాం కమలాయతాక్ష్యాం ।**
**స్వప్రాణనాథం పరసుందరీభి**
**స్సుసంగతంవా హృది భావయంత్యామ్ ॥ 19**

**తా :** తన ప్రాణనాథుండైన శ్రీకృష్ణుడు పరస్త్రీలతో బోయెనని మనంబున నెంచుచు విరహాతురురాలగుచు నారుక్మిణీదేవి యున్న సమయమున.

**శ్లో॥ సంవర్త విశ్వావసు నారదాది**
**సంగీయమానాద్భుత గోపవేషః ।**
**ప్రాప్తోత్సవః కేశవాగతోఽభూ**
**న్మృదంగ భేరీపణవానకాద్యైః ॥ 20**

**తా :** మృదంగభేరీ పణవానకాది వాద్యంబులతోగూడి మహాసంతోషముతో సంవర్త విశ్వావసునారదాది మహామునులచే గానము సేయబడుచున్న యద్భుతమైన గోపవేషము గల కేశవుండు వచ్చెను.

**శ్లో॥ భేరీస్వనం సైనిక ఘోషయుక్తం**
**శంఖారవం చాపి నిశమ్యదేవీ ।**
**కోలాహలః కో౽యమితోవదేతి**
**సఖీజనస్స్వం పరితో దదర్శ ॥ 21**

**తా :** సైనికుల ధ్వనితో భేరీశంఖరవంబులు రుక్మిణీదేవి విని యేమి యీ కోలాహలమని తనసఖీజనము నడిగె...

**శ్లో॥ తదంతరే సమాయాతా కేశవస్య పురోగమాః ।**
**భృత్యాపరిచ్ఛదైస్తూర్ణం తాం దదర్శ హరిప్రియా ॥ 22**

**తా :** అంతలో శ్రీకృష్ణుని పరివారజనమును ఛత్రచామరాది సాధనములతో భృత్యులును వచ్చిరి వారల నా రుక్మిణీదేవి జూచి,

**శ్లో॥ ఏతేదుష్టా హరిందేవం మత్ప్రియం తరుణీరతం ।**
**అకుర్వన్నితి మత్వాతు బంధయామాస భామినీ ॥ 23**

**తాడయామాస చ క్రీడా సఖీభిర్భోజనందినీ ।**
**సంతాడితా స్తుతే సర్వే బభూవుస్సుపలాయితా ॥ 24**

**తా :** రుక్మిణీదేవి వీరు దుష్టులు నా ప్రియుడైన శ్రీహరిని తరుణీరతునిగ జేయుచుండిరని తలంచి తన చెలికత్తెలచే వారలను బంధింపజేసి కొట్టించెను. వారలా రుక్మిణీదేవి చెలికత్తెలచే కొట్టబడి యందరు బరుగెత్తుకొని పోయిరి.

**శ్లో॥ తతస్సమాగతః కృష్ణో ధృతమాల్యానులేపనః ।**
**సుగంధవాసితాశాంతైః ప్రియైర్బృందారకైస్సహ ॥ 25**

**తా :** అంతట వంటినిండుగ చందనమలంది మాలికలు ధరించి దిగంతములను పరిమళింపజేయుచున్న ప్రియులైన దేవతలతో గూడి శ్రీకృష్ణదేవుండు వచ్చెను.

**శ్లో॥ దృష్ట్వా హరిం పరవధూరచితాంగ రాగం**
**కృద్ధావివేశ వసతించ కవాటబంధం ।**
**కృత్వాపి తర్జనముదారస దోషవాచా**
**తీక్ష్ణిబభూవ సదనే కమలాయతాక్షీ ॥ 26**

**తా :** రుక్మిణీదేవి యాశ్రీకృష్ణదేవునాలోకించి పరస్త్రీలచే రచింపబడిన యంగరాగము గలవానిగ దలంచి యింటిలోనకు బోయి కవాటబంధన మొనరించి యతిరోషముతో నుండెను.

**శ్లో॥ కవాటం తాడయామాస తదాస్మేరాననో హరిః ।**
**ఇందిరామందిరే లీనం వచ నోవాచ కించన ॥ 27**

**తా :** అప్పుడా శ్రీకృష్ణుడు చిరునగవుతో తలుపుకొట్టెను. రుక్మిణియు నింటిలోనుండి యేమియు బలుకకుండె.

**శ్లో॥ దేవిత్వదానన సుధాంశుమహం దిదృక్షుః**
**ప్రాప్తోఽస్మికిం కథయ కోపనిమిత్తమద్య ।**
**బధ్వా కవాటమపి వాచముదారవాక్త్వం**
**కింతిష్ఠసేఽబ్ధితనయే వచనం ప్రదేహి ॥ 28**

**తా :** అప్పుడా శ్రీకృష్ణుడోదేవీ! నీ ముఖచంద్రుని జూచు వేడుకతో నేను వచ్చితినని నీవు తలుపు వైచుకొని మాటలాడకుంటివేమి నీకోపమునకు గల కారణమెరింగింపుమనియె.

**శ్లో॥ ఇత్యుక్త్వా మాధవోలక్ష్మ్యావచశ్శుశ్రూషయా పునః ।**
**కవాటం తాడయామాస ప్రాహ లక్ష్మీరమర్షితా ॥ 29**

**తా :** ఇట్లడిగినను మాటలాడకుండుటచే నామె వాక్యములు వినగోరి మరల తలుపుగొట్టెను. అందులకు కోపంబుతో మహాలక్ష్మియగు రుక్మిణీదేవి యిట్లనియె.

**శ్లో॥ అంగుళ్యా కః కవాటం ప్రహరతి ?**

**తా :** యెవరా వ్రేళ్ళచే తలుపు గొట్టువారు.

**కృష్ణుడు : కుటిలే మాధవః**

**తా :** ఓ చిన్నదానా మాధవుడు.

**రుక్మిణి : కిం వసంతో ?**

**తా :** వసంతుడవా?

**కృష్ణుడు : నో చక్రీ.**

**తా :** కాదు చక్రిని.

**రుక్మిణి : కిం కులాలో ?**

**తా :** కుమ్మరివాడవా ?

**కృష్ణుడు : న హి ధరణిధరః**

**తా :** కాదు భూమిని ధరించినవాడను.

**రుక్మిణి : కిం ద్విజిహ్వః ఫణీంద్రః ?**

**తా :** రెండు నాలుకలు గల త్రాచుపామువా!

**కృష్ణుడు : నాహం ఘోరాహిమర్దీ**

**తా :** కాను ఘోరమైన పామును మర్దించినవాడను.

**రుక్మిణి : కిమసి ఖగపతిః**

**తా :** గరుత్మంతుడవా ?

**కృష్ణుడు : ర్నోహరిః**

**తా** : కాదు హరిని.

**రుక్మిణి** : **కిం కపీంద్రస్త్వం**

**తా** : నీవు కపీంద్రుడవా ?

**ఇతీందిరాయాః ప్రతివచనజడః శ్శౌరిరాహానుసాంత్వం**

అనిన యిందిరావాక్యములచే బుద్ధి మాంద్యము గలవాడై యామెను ప్రసన్న హృదయనుగా జేయగోరి శ్రీకృష్ణుడిట్లనియె.

**శ్లో॥ దేవి త్వంకిమిదం కరోషి సుముఖం మాం తర్జయిత్వాగిరా**
**మద్భృత్యాస్తవకింకరైరభిమతాహాతాడితా వైముహుః ।**
**మత్పాదాంబుజసేవనాయ పరితః ప్రాప్తాస్సురాణాంవరం**
**మాకార్షీర్బహిరంగణస్థలగతం నీచాస్వనాథం యథా ॥ 30**

**తా :** ఓ దేవీ! నీవు నీ ప్రియుండనగు నన్ను వాక్కులచే భయపెట్టుచు నిటుజేసితి విదియేమి? నాయిష్టులైన భృత్యులందరు నీ కింకరులచే మాటిమాటికీ కొట్టబడిరి. వారలు నాపాదాంబుజసేవనార్థమై వచ్చిన వారలు. దేవదేవుడనైన నన్నిట్లు నీచులవలె వీధియందు నిలువబెట్టకుము.

**శ్లో॥ త్వంమామత్రవిహాయ కాముక ఇవ త్వత్పాద సేవా రతాం**
**ధూర్తైః కామిభిరన్వితః ప్రతిదినం స్త్రీ దేహ సంసర్గజం ।**
**భుక్త్వా ప్రాకృతవత్సుఖం లఘుతరం ప్రాప్తం స్వయం సాధువ**
**న్నీచంకర్మకథంత్వయా కృతమిదం నాథేన నాకౌకసామ్ ॥ 31**

**తా :** నీ పాద సేవకురాలనైన నన్నిచట విడిచి కాముకుని వలె ధూర్తులైన విటులగూడి ప్రాకృతునివలె లఘుతరమైన స్త్రీ దేహసంబంధమైన సుఖముననుభవించి సాధువునివలె వచ్చితివి. దేవతలకు నాథుడవైన నీచే నీచపు కర్మమేల చేయబడెను ?

**తా :** సేనతో గూడి వనంబున దుష్టజంతువులను వధింపబోయి యెండలో తిరిగితి. నా శరీరంబున నెండవేడిమి యెక్కువయగుచున్నది. యెట్లు నివారింపబడునో తెలుపుము.

**రు. శ్లో॥ జ్యోత్స్నాతటిత్కువలయార్తి హరంపయోదం**
**చంద్రంవినా నసహతే కుముదాభిరామం ।**
**తాభ్యాం సమాన సుషమాం తదిమాం ముకుంద**
**జ్ఞాత్వా కథం రసికవర్య కుతో విలంబః ॥ 36**

**తా :** వెన్నెలయు మెఱుపును భూమి పీడనణంచు మేఘమును కలువల రేడైన చంద్రుని విడువనిరీతి దెలిసియు వాటితో సమానమైన కాంతిగల దాననైన నన్ను విడచి విలంబన మేలజేసితివి?

**కృ. శ్లో॥ లోకాటవీషు మునిదైవత గోసమూహాన్**
**సాధూన్ సదా స్వకులవృత్తి పదాన్ద్విషంతి ।**
**పౌలస్త్యముఖ్య రజనీ చర దుష్టసత్వా**
**స్తేషాంవధార్థమభవత్కమలే విడంబః ॥ 37**

**తా :** మునులను గోవులను సజ్జనులను బాధించు దుష్ట రాక్షసులను వధించుట కాలస్యమాయెను.

**రు.శ్లో॥ దయాక్షమాది కళ్యాణగుణయుక్తే తు త్వయా ।**
**నకార్యా మృగయా యాత్రా జీవహింసా పరానఘ ॥ 38**

**తా :** దయా క్షమాది కళ్యాణ గుణములు గల నీవు ఘోరకృత్యమైన జీవహింస గల వేట కేలబోయితివి?

**కృ.శ్లో॥ పరిత్రాణాయ సాధూనాంవినాశాయ చ దుష్కృతాం ।**
**ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥ 39**

**తా :** సాధువుల రక్షించుటకును, దుర్మార్గులను శిక్షించుటకును, ధర్మములు నిలుపుటకును, ప్రతియుగంబున నవతరించుచుంటిని.

**రు.శ్లో॥ గంధోవిభాతి పృథివీ తరుపుష్పజాతైః**
**కస్తూరికా మలయజైరపి నార్జితస్తే ।**
**త్యక్త్వాసుపుష్పిత తరూనళిభిస్సుసేవ్యః**
**ప్రాప్తః కథం కథయ కాంతిమనోహరాంగే ॥ 40**

**తా :** ఓనాథా భూమియందలి వృక్షములు పుష్పజాతులచేతను కస్తూరీ మంచి గంధముల చేతను నీకీపరిమళమారింప బడలేదు. పుష్పించిన వృక్షములను వదలి తుమ్మెదలచే ననుభవింపదగిన గంధము నీమనోహరాంగము నందెట్లు గలిగెను.

**కృ.శ్లో॥ దుష్టసత్వవధప్రీత దేవగంధర్వవర్షితాత్ ।**
**పుష్పవర్షాత్సముత్పన్నో గంధోఽన్య ఇవ భాతి మే ॥ 41**

**తా :** దుష్టరాక్షస వధానంతరమున దేవగంధర్వులు వర్షించిన కల్పవృక్షముల పుష్పవర్షము వలన గలిగిన పరిమళముగాని మరియొకటి గాదు.

**కృ.శ్లో॥ కందర్పచాప శిఖరాణి ఫలాశ కోశ**
**శోణానితే నఘపదాని విభాంతిగాత్రే ।**
**ఏతాని బాలవిధుగాత్ర మనోహరాణి**
**ప్రాప్తాని కేన నవసుందర సుందరీణామ్ ॥ 42**

**తా :** సుందరులకు సుందరుడవైన యోకృష్ణా! నీ శరీరము నందు బాలచంద్రరేఖలవలెను మన్మధ ధనుశ్శిఖరములైన మోదుగ మొగ్గలవలె నెఱ్ఱనైన చిహ్నములు గనుపించుచున్నవేమి కారణము ?

**కృ.శ్లో॥ మృగయాయాం మహారణ్యే ధావతో మే మృగానను ।**
**గాత్రంతీక్ష్ణముఖైరాసీత్కంటకైర్వ్రణచిహ్నితమ్ ॥ 43**

**తా :** అరణ్యంబున వేటకై మృగంబుల ననుసరించి బరుగెత్తుచుండుటచే

తీక్ష్ణాగ్రములు గల కంటకములచే నిట్లు నాశరీరంబున వ్రణములు గనబడుచున్నయవి.

**రు.శ్లో॥ హేపంకజాక్ష జితబింబఫలేధరేతే**
**ముక్తాభనాస రుచిరేఽపి చ విద్రుమాభే ।**
**దష్టఃకుతః కిసలయేశుకకాంత ఏవ**
**భాతి వ్రణః కథయ మే మృగయాంగతస్య ॥ 44**

**తా :** ఓ కృష్ణా! వేటకుబోయిన యెడల బింబఫలమును జయించిన కాంతిగల నీయధరంబున తెల్లనైన ముత్యపు కాంతి నతిక్రమించి పగడముతో సమానమైన నీయధరమును లేతచిగురుటాకున చిలుక కొరికిన రీతిని వ్రణములుండుటకు గారణమేమి?

**కృ.శ్లో॥ అభయాయ చ దేవానాం భయాయచ సురద్విషాం ।**
**ధ్మాతేన పాంచజన్యేన జాతమేవంతు నాన్యథా ॥ 45**

**తా :** దేవతలకభయమిచ్చుటకును రాక్షసుల భయపెట్టుటకును, పాంచజన్యము పూరించుట వలన నిట్లు గలిగెను గాని మరియొకటి గాదు.

**రు.శ్లో॥ గోత్రోద్ధరణకాలేచ రుద్రకార్ముక భంజనే**
**ఆహవే రావణాదీనాం న శ్విద్యతి కటస్థలం ॥ 46**

**శ్వేదాంబుదేవ భగవన్ముఖచంద్ర బింబే**
**పద్మేతరంగ జలబిందు రివప్రఫుల్లే ।**
**భాతీశ తేకపట కృత్యమిదంముకుంద**
**సత్యంభవాన్వదతి జారశిఖామణే మే ॥ 47**

**తా :** గోవర్ధనగిరి యెత్తిననాడుగాని హరధనుర్భంగము గావించిననాడు గాని, రావణాదుల యుద్ధ కాలమున గానీ నీ దౌడలు చెమర్చలేదు, బాలచంద్రబింబమువంటి నీ ముఖమునందు వికసించిన పద్మమున దరంగజలబిందువులు చిందినట్లు చెమటబిందువులు గన్పించుచున్నవి,

నీవు జారశిఖామణివి. సత్యము చెప్పుచుంటిననుచుంటివి నిశ్చయముగ యిది నీ కపట కృత్యమే.

**కృ.శ్లో॥ ఛత్రచామర భృత్యానామసాన్నిధ్యాత్తదా మమ ।**
**స్విన్నంగాత్రమిదందేవి దివాకరకరైః ఖరైః ॥ 48**

**తా :** ఛత్రము చామరములు భృత్యులు దగ్గర లేకుండుటచే గాఢములైన సూర్యకిరణములచే నా శరీరము చెమటబట్టెను.

**రు.శ్లో॥ ఇంద్రనీల నిభే దేహే కుంకుమాంకః కుతస్తవ ।**
**అంగనా గాత్రసంసర్గీ సత్యం ధూర్తాగ్రణీర్వద ॥ 49**

**తా :** స్త్రీ శరీరస్పర్శము గలవాడవు. ధూర్తాగ్రేసరుడవునైన యోకృష్ణా ! యింద్రనీల మాణిక్యములతో సమానమైన నల్లని కాంతి గల నీ శరీరమున గుంకుమ చిహ్నములెట్లు వచ్చినవో యెరింగింపుము.

**కృ.శ్లో॥ ఫుల్లపద్మరజో జాలైః పవమాన సముద్ధతైః ।**
**సంగాద్వపుస్తథా భాతి నాస్తి మే కుంకుమాగతిః ॥ 50**

**తా :** వాయువుచే గొట్టబడి పద్మముల యందుగల పరాగము బడుటచే నాశరీరమట్లు ప్రకాశించుచున్నది గాని కుంకుమ సంబంధ మెంతమాత్రమును లేదు.

**రు.శ్లో॥ పుండరీకాభయోర్దేవనేత్రయోస్తే విశాలయోః ।**
**రాగోజాగరసంభూతః కథం ప్రాప్తస్సఉచ్యతామ్ ॥ 51**

**తా :** ఓ దేవా! తెల్లతామరపూల వలె విశాలములైన నీ నేత్రములందు జాగరము వలన గలిగిన రక్తిమ యెట్లు వచ్చినదో యెరుంగింపుము.

**కృ.శ్లో॥ ధూర్తదానవరోషేణ రక్తిమాసమజాయత ।**
**నేత్రయోర్మే విశాలాక్షీ నాన్యథా మంతు మర్హసి ॥ 52**

**తా :** ఓరుక్మిణీ ధూర్తులైన దానవులయందుగల రోషముచే నాకనులెఱ్ఱబడినవిగాని మరియొక రీతిగా దలపవలదు.

**రు.శ్లో॥ తవనవ నళినాక్షయా వక్షాంకో**
**నిటలతటేవటురర్ధచంద్రకాంతే ।**
**యువతీజన పదాశ్రితో విభాతి**
**ప్రతివద జార కుతస్సమాగతోఽయమ్ ॥ 53**

**తా :** ఓ జారశిఖామణీ! యర్ధచంద్రునితో సమానకాంతిగల నీ నిటలతటంబున యువతీజన పదాశ్రితంబైన లాక్షాచిహ్నము గనుపించుచున్న దెచ్చటనుండి వచ్చుచుంటివో జవాబు చెప్పుము.

**కృ.శ్లో॥ మస్తకేదృఢవిన్యస్త మస్తకత్రాణ ఘర్షణాత్ ।**
**రక్తస్త్రత సముద్భూతో లక్తక భ్రమకృత్తవ ॥ 54**

**తా :** శిరంబున బిగించి పాగాజుట్టు కొనుటచే యాబిగివలన నెఱ్ఱనగు రేఖలుద్భవించి యది నీకు లత్తుకవలె భ్రమగలుగ జేయుచున్నది.

**రు.శ్లో॥ వేదశాస్త్ర విగీతంహి పరదారావమర్శనం ।**
**తత్రాసక్తస్య కిం చిత్రం కితవా సత్యభాషణమ్ ॥ 55**

**తా :** పరస్త్రీలతో గూడుట నింద్యమని వేదశాస్త్రముల యందు జెప్పబడినది దానియందాసక్తి గలవాడబద్ధమాడుట కేమి చిత్రము.

**శ్లో॥ మాయిన్ దోష తిరోధానే చాస్తితేఽతీవకౌశలం ।**
**త్వదుక్తిఘున విశ్వాసో యదిసాక్షీ స ఉచ్యతామ్ ॥ 56**

**తా :** ఓ మాయకాడా! దోషమును గప్పుకొనుట యందు నీకు జాలకుశలత్వము గలదు. నీమాటల యందు నాకు నమ్మకము లేదుగాన సాక్షులెవ్వరైన నున్నచో జెప్పుము.

**కృ.శ్లో॥ యాతోదైత్య వధాయాహం న స్త్రీణాంసమితిం ప్రతి ।**
**ఇత్యర్థే దేవకస్సాక్షీ తంవదత్వం మమాచిరమ్ ॥** **57**

**సంహారకర్తా జగతాం త్రయాణాం**
**యో దానవానాం త్రిపురం దదాహ ।**
**పౌలస్త్యబాణాది వరప్రదాతా**
**సాక్షీ స మే కర్మణి శూలపాణిః ॥** **58**

**శ్లో. సాక్షీసుశీలో నియతోయధార్థ ।**
**ద్రష్టాయధాభూతవచాః ప్రసిద్ధః ॥**

**తా :** నేను రాక్షసుల సంహరింప బోయితిని గాని స్త్రీ సమూహమును గూర్చి గాదు. దీనికి దేవకుడు సాక్షి గనుక నాతని శీఘ్రముగ నడుగుము. మరియు,

మూడు లోకములు సంహరించు వాడును త్రిపురాసురుల జంపినవాడును రావణ బాణాసురులకు వరములనిచ్చినవాడునైన శూలపాణి యీ కర్మమునందు నాకు సాక్షియై యున్నాడు.

**రు.శ్లో॥ ఆర్యాసమాలింగిత వామభాగో ।**
**విరించి హంతా స కథంను సాక్షీ ॥** **59**

**తా :** పార్వతిచే నాలింగనము జేసుకొనబడిన వామభాగము గలవాడు మరియు బ్రహ్మదేవుని సంహరించినవాడు, అనగా శుద్ధకాముకుడు బ్రహ్మహత్యా పాతకుడునైన యీశ్వరుండెట్లు నమ్మదగినవాడు.

**కృ.శ్లో॥ త్రైలోక్యనాథః పరవీరహంతా ।**
**సాక్షీ స మే కర్మణి వజ్రపాణిః ॥**

**తా :** శత్రువీరులను సంహరించెడు ముల్లోకనాథుడైన దేవేంద్రుడీపని యందు నాకు సాక్షి యగుచున్నాడు.

**రు.శ్లో॥ పరాంగనా స్పర్శజ శాపయుక్త ।**
**సహస్రనేత్రస్స కథం ను సాక్షీ ॥** **60**

**తా :** పరస్త్రీ సంపర్కము వలన శాపము బొందిన దేవేంద్రుడెట్లు సాక్షియనదగును.

**కృ.శ్లో॥ సూర్యాంశు తాపహరణాయ భువిప్రవృత్త ।**
**స్సాక్షీ స మే తత్ర సుధామయూఖః ॥**

**తా :** సూర్యకిరణంబులచే గలిగిన తాపమణుచుటకు నియామకుడైన చంద్రుని సాక్షిగ నీ పనియందుంచినాడను.

**రు.శ్లో॥ మునీశనారీ పరిమర్శ దోషా ।**
**తీక్ష్ణశ్శశాంకస్స కథం ను సాక్షీ ॥** **61**

**తా :** గురుభార్యా సంగమదోషంబున కృశించిన చంద్రుడెట్లు సాక్షియగును.

**కృ.శ్లో॥ జితేంద్రియశ్చాగమ తత్త్వవేత్తా ।**
**సాక్షీ స మే కర్మణి వా వసిష్ఠః ॥**

**తా :** జితేంద్రియుడు నాగమతత్వము నెరింగినవాడునైన వసిష్ఠ మహర్షి నాకీపనియందు సాక్షిగనుంచినాడను.

**రు.శ్లో॥ దేవేశ జన్మార్జిత దోషయుక్తో ।**
**వేశ్యాతనూజస్స కథం ను సాక్షీ ॥** **62**

**తా :** వేశ్యాపుత్రుండై పుట్టుకలోనే దోషముగల వసిష్ఠుడెట్లు నమ్మదగినవాడు.

**కృ.శ్లో॥ పాండవా ధర్మనిరతాస్తేమే కర్మణి సాక్షిణః ।**

**తా :** ధర్మాత్ములైన పాండవులీ కార్యమందు నాకు సాక్షులు.

**కృ.శ్లో॥ ఈశానవాసవ వసిష్ఠశశాంక పార్థ**
**ద్వైపాయనాఖ్య మునివారిధి పావకానాం ।**
**ఏకైకదోషముపకల్ప్య వినిందసి త్వం**
**తస్మాత్త్వవాత్ర భువనే న హి దోషహీనః ॥ 67**

**తా :** శంకరేంద్ర వసిష్ఠచంద్ర పాండవ వ్యాస సముద్ర పావకులయం దొక్కొక దోషమును గల్పించి నిందించుచుంటివి గాన నీభువనంబున దోషహీనుడే లేడు.

**శ్లో॥ అతోఽత్రసాక్షిణం వక్తుమశక్నోమ్యతి కోపనే ।**
**ఉపాయస్తత్ర వక్తవ్యః ప్రత్యయస్తే యథాభవేత్ ॥ 68**

**తా :** అతి కోపముగల యోరుక్మిణీ యిచ్చట నీకు సాక్షిని చెప్పుటకు నేను జాలను. నీ యభిమత మెట్లగునో దానికి దగిన యుపాయము నీవే వచింపుము.

**రు.శ్లో॥ అసాక్షికం దుస్సాక్షి యద్వివాదః పరంహరే ।**
**ప్రమాణం తత్రకర్తవ్యమితిశాస్త్రేషు నిశ్చయః ॥ 69**

**పుండరీకాక్ష! తే సత్యం త్రిషులోకేషు విశ్రుతం ।**
**సర్వాన్ సత్యవతఃకుర్యాద్భవాన్ సత్యంకరోతు తత్ ॥ 70**

**తా :** ఏ వివాదము సాక్ష్యము లేనిది దుష్ట సాక్ష్యము గలదియగునో అట్టి సమయమున ప్రమాణము సేయుట ముఖ్యమని శాస్త్రములయందు జెప్పబడియున్నది. గాన నీ సత్యము మూడు లోకముల యందును బ్రఖ్యాతినొందును. ధర్మశాస్త్రవేత్తల నందరిని నీవు సత్యవంతులుగ జేయుము.

అనగా నీవు మరియే స్త్రీ గృహములోనికి బోలేదని ప్రమాణము సేయు మనినదని భావము.

**కృ.శ్లో॥ అంభాంసిప్రవిశామి కుంభనిహితం గృహ్ణామి కుంభీనసం**
**జ్వాలాజాల కరాళకం హుతవహం నిశ్శంకమద్యాశ్రయే ।**
**యద్వాసుందరి దేవతామభిమతా ముల్లంఘయేయం ధృవం**
**విశ్వాసో న తథాపి తే యదితులా మారోహయేయం రమే ॥ 71**

**తా :** నీటిలో దిగియెద గుండలోనుంచిన త్రాచుపామును బట్టెద, జ్వాలాజాల వదనుండగు పావకుని నిశ్శంకముగ బట్టి కొనియెద. నట్లుగాకున్న నిష్టదేవతోల్లంఘన మాచరించెద నట్లైన నీకు విశ్వాసము గలుగకున్నచో త్రాసునందు గూర్చొనియెద (ఇదియు నొక ప్రమాణములోనిదిగ వచింతురు).

**రు.శ్లో॥ వార్ధిస్తే శయనీయమేవ సమభూల్లీలోపధానంఫణి**
**త్వత్తేజః పరమాణురేవదహనో భృత్యాస్సమస్తాస్సురాః ।**
**కుక్షిన్యస్తజగత్రయస్య భవతః కావాసమానాతులా**
**నాభూత్సర్వమిదంప్రమాణమథ తేష్వేకైకమేవంకుతః ॥ 72**

**తా :** సముద్రము నీకుశయన స్థలము, శేషుదేతలగడ నీ తేజములో పరమాణువు గదపావకుడు, దేవతలందరు నీకు భృత్యులే, మూడులోకములు గుక్షియందుంచుకొనిన నీకు సమానులెవరు? స్థావరజంగమాత్మకమైన బ్రహ్మాండమంతయు నీకు ప్రమాణముగాదు గదా ప్రత్యేక మొక్కొకరు నీ సమాను లెట్లగుదురు ? (అనగా స్వామీ నీవు త్రాసులో నెక్కిన నీతో సమానముగ తూగువారలెవ్వరును లేరుసుమాయని యభిప్రాయము.)

**కృ.శ్లో॥ సర్వంమేవచనం త్వసత్యమథతే సర్వేఽపి దుస్సాక్షిణో**
**లోకే కించిదపి ప్రమాణకరణే యోగ్యం నచాసీద్రమే ।**
**త్వత్సధ్మాంతరవేశనే తవముఖాస్వాదేహ్యుపాయఃకథం**
**దేవి త్వం కథయేతి తేనగదితా స్మేరాననా సాభవత్ ॥ 73**

**తా :** ఓ దేవీ నేను చెప్పిన మాటలన్నియు నబద్ధములు, నేను చెప్పిన సాక్షులందరు దుష్టులు, లోకమున నీకు బ్రమాణముగ చెప్పవలసిన దేమియు గనుపించదు. నీ యింటిలోనకు వచ్చుటకు గాని నీ ముఖమును చుంబనము సేయుటకుగాని యుపాయమేమియు గనుపించదుగాన నీవే వచింపుమనిన యారుక్మిణీదేవి చిరునవ్వుతో శ్రీకృష్ణుని కిట్లనియె.

**రు.శ్లో॥ తతఃప్రాహ సఖీవాక్యం హృదయజ్ఞ జనార్దనం ।**
**ఇందిరా మందిరావేశే భకారోగుణ్యతామితి ॥ 74**

**తా :** తన మనస్సు నెరింగిన జనార్దన దేవునితో నీవు లక్ష్మీనిలయంబు బ్రవేశించుటకు భకారము గుణించుమని చెప్పెను (ఇచ్చట భకారగుణకమన నర్థమేమియో దెలియలేదు. కానిముందు శ్లోకార్థమును బట్టిచూడగ బ్రతిమాలుకొనినచో నీకు తలుపు దీసెదనని రుక్మిణీయభిప్రాయముగ దోచును).

**కృ.శ్లో॥ వక్త్రప్రభాహ సితపూర్ణసుధాంశు బింబే**
**దాసీకృతా నిమిషసిద్ధవధూకదంబే ।**
**ఆకాంక్షిణం స్మరవిహార కళావలంబే**
**స్నేహేన మామనుగృహాణ లసన్నితంబే ॥ 75**

**తా :** ముఖకాంతిచే జయింపబడిన పూర్ణచంద్రబింబము గలదానా! దాసీలుగ జేయబడిన దేవసిద్ధ కాంతలు గలదానా! కళాశాస్త్రము నవలంబించినదానా! మంచి నితంబస్తలములు గలయో రుక్మిణీ! నిన్నుగోరుచున్న నన్ను స్నేహభావముచే ననుగ్రహింపుము.

**శ్లో॥ ఏవమన్యాపదేశేన భకారోగుణితేసతి ।**
**సఖ్యాప్రసరయామాస కవాటం భీష్మకాత్మజామ్ ॥ 76**

